
చురుకులతో చురకలు వేస్తున్నట్లు ఎవరోతన ప్రతీ అవయవాన్ని తూకంవేసి కొలతలు తీస్తున్నట్లు తట్టుకోలేని అనుభూతి చెప్పుకోలేని అవమాన భావన



ఏదో బాధ ఆమె గుండెలో సుడి తిరిగింది ఇంట్లో మగాడు

అసలేతక్కువ జీతగాడు పైగా జూదగాడు

బిడ్డకి తెగులు పట్టుకుందని కబురంపితే దిగులు పడలేదు సరికదా పట్నం తీసుకు పొమ్మని తన ఖర్మకి తననే బలికమ్మని శపించకుండా ఉంటే? ఏమైతే అదే అవనీ అని ఇంటిపట్టునే ఉంటే? ఆ రౌడీ చూడక ముందే వెళ్ళి ఉంటే?

ఏదీ తను అనుకున్నట్టు జరగని నిర్భాగ్య జీవితం తనది సంసారాన్ని ఈదలేని గంపెడు పిల్లలు తండ్రి ఇంట పుట్టడం ఒకతప్పు పెళ్ళయితే చాలని స్కూలులో పనిచేసే పూర్ణాన్ని, వ్యసనపరుణ్ణి కట్టు-కోవడం మరొక తప్పు

మురిగ్గుంటలోంచి వచ్చి బురద గుంటలోకి దొర్లినట్టయింది

బస్టాండుకి చేరుకుంది

అప్పుడే బస్సు వచ్చి ఆగింది

వెంటనే ఎక్కి ఓ మూల సీటులోకి పోయి ఒదిగి కూర్చుంది

ఓ పావుగంట గడిచేటప్పటికి జనంతో నిండి-పోయింది ఆమె ప్రక్కన సీటు ఖాళీగా వున్నా ఎవరూ కూర్చోలేదు

తన వెనుకసీటులోకి వచ్చి కూర్చున్న చెంచు సుబ్బయ్య మాష్టార్ని తనే పలకరించింది ఆయన కుశల ప్రశ్నలువేసి తన ధోరణిలో పడిపోయారు

ఒళ్ళో వున్న పసికందుని జోకొడుతోంది కిటికీ-లోంచి ఎటో చూస్తుండి పోయింది


తన ప్రక్కన ఎవరో కూర్చున్నారు ఆమె పట్టించు-కోలేదు మరి కాస్సేపటికే మరో బస్సు చెడి-పోయిందని బిలబిలలాడుతూ ఈ బస్సులోకి ఎక్కేశారు, జనం

వూపిరి పీల్చుకునే ఎడం లేదు

సీత కడుపులో ఏదో ఆరాటం అంతవరకు ఏమీ తినకపోవడంచేత విపరీతమైన ఆకలి ఆ బాబుని ఎత్తుకునే ఉండడంచేత ఒళ్ళు నలిగినంత సలుపులు భరించరాని తలపులు

'టిక్కెట్ టిక్కెట్' కండక్టరు జనాన్ని నెట్టు-కుంటూ, కసురుకుంటూ అరుస్తుంటే రొంటినున్న డబ్బు తియ్యబోయింది

'వద్దు నేను తీస్తాలే' అన్న మాటలు విని తలతిప్పి చూసింది రాజారాం అదిరిపడింది లేచి మరో చోటికి పోదామనుకొంది ఎక్కడా కదిలే సందు లేదు




లేచే ఓపికగాని, పోయే శక్తిగాని తనకి లేవు.

మూడు రూపాయల టిక్కెట్టు కొనగానే ఆమె మీద ముడుపు చెల్లించి సొంతం చేసుకొన్నట్లు, ఆమె మరల మాటాడక పోవడంచేత తనంటే ఇష్టపడి-నట్లు సంబరపడుతున్నాడు రాజారాం

కుదుపుతో బస్సు కదిలింది

రాజారాం ఆమెకి దగ్గిరగా జరిగాడు

అతని మో చెయ్యి ఆమె కడుపు మీది ముడకల్లో గిలిగింతలు పెడుతోంది

అతని బుజం ఆమె బుజాన్ని సుతారంగా రాచు-కొంటోంది అతని చెయ్యి ఆమె ఒడిని తడుము-తోంది అతని తల ఆమె బుజంపై వాలుతోంది

'సీతా, బాబునియ్యి నే ఎత్తుకుంటా' మొగుడిలా చెవిలో గుస గుసలా అంటున్నాడు

అమె కళ్ళు మండుతున్న దివిటీల్లా అతని వైపు తిరిగాయి

తనని కానట్టు ఎటో చూస్తున్నాడు

లైట్లు ఆరిపోయాయి

బస్సు వేగం అందుకొంది

రాజారాం ఏదో విధంగా ఆమెని తాకుతూనే వున్నాడు ఏవేవో వూసులు చెబుతూనే వున్నాడు

సీత కిటికీలోంచి వెలుపలికి చూస్తోంది సాధ్య-మైనంత మేర అటువైపుకి తిరిగి కూర్చుంది ఆమె నోట్లో నలిగే పైటకొంగు ఆమె ఆపుకొంటున్న దుఃఖానికి సాక్ష్యంగా వుంది

ఎదుటి సీట్లో జరుగుతున్నదంతా చీకటి కలవాటు పడ్డ చెంచు సుబ్బయ్యగారి కంటబడుతోంది వాడి దౌర్జన్యాన్ని అసహ్యించుకుంటున్నారు అసహనంగా ఆవేశంగా భావించుకుంటున్నారు కానీ

మనస్సు వాడు మునసబు తమ్ముడు మోతుబరి తలుచుకుంటే వూరినుంచి తన్ని తరిమేయగలడు నీకు సంసారమే ఓ భారం సొంత కొంప వున్న వూరు అవి వొదులుకొని దూరం పోలేవు నోరు మూసుకు కూర్చో' అని గదిమింది

ఏమి చెయ్యలేని నిస్సహాయత, అసమర్థత

అయినా ఆ సీత మాత్రం అలావూరుకుంటుందేం దానికి వాడంటే ఇష్టమేమో? ఇంకొకరైతే చెప్పు-తీసుకొట్టరూ? వాళ్ళెలా చస్తే నాకేం! నంగ-నాచిలా మొహం ఇదీని గ్రంథసాంగురాలే. ఈ రోజుల్లో ఎవర్నీ నమ్మకూడదుస్మీ, ఇంకా నయం కలగజేసుకున్నాను గాదు తన మనస్సుని సమాధాన-పరచుకున్నారు

బస్సు ఆగుతోంది

జనం దిగుతున్నారు మళ్ళీ అంతకంటె రెట్టింపు మంది ఎక్కుతున్నారు

లైట్లు వెలిగినప్పుడు జరిగే రాజారాం ఆరిపోగానే ఆమె మీదికి వాలిపోతున్నాడు

మధురోహల్లో తేలిపోతున్నాడు

ఆనందపు లోయల్లోకి తూలిపోతున్నాడు

బస్సు దిగగానే సీతని మామిడి తోపులో అనుభ-వించి గాని వదలకూడదు అనే నిశ్చయం అతని గుండెల్లోంచి ఉరుకుతోంది

తను పడుతున్న దురవస్థ పగవాళ్ళకి గూడ కలగకూడదనుకునే సీత కళ్ళల్లోంచి నీరు ఉబుకు-తోంది.

రాజారాం వూపిరి ఆమె మెడని కాలుస్తోంది సీత గుండె వేదనతో దట్టించిన తుపాకి గుండై ఆమెని పేలుస్తోంది.

అతని మగతనం, అహంభావం అతన్ని వూహా లోకంలో తేలుస్తోంది ఆమె నిస్సహాయత నీరై బిందువుల్ని కళ్ళల్లోంచి రాలుస్తోంది

భారంగా గడిచిన ముప్పావుగంటా మూడు యుగాల్లా అనిపించాయి.

దిగాల్సిన వూరొచ్చింది

మామిడి తోపులో ఎదురు చూస్తుంటా రావాలి సుమా ఎలా తప్పించుకుంటావో చూస్తా ' చెవుల్లో వూదేసి దిగిపోయాడు రాజారావు

సీటులోంచి లేస్తూనే గట్టిగా ఏడ్చేస్తోంది సీత బాబుని బుజాని కెత్తుకుని ఎలాగో కిందికి దిగింది

నిస్సత్తువగా నేలమీదే కూలబడిపోయి పసివాణ్ణి కాళ్ళ మీదకి పడుకోబెట్టుకుంది

దిగేవాళ్ళంతా ఏం జరిగిందీ తెలీక ఆమె చుట్టూ మూగుతున్నారు

బస్సులో జనం తొంగి తొంగి చూస్తున్నారు

'అయ్యో దేవుడోయ్ నాబిడ్డ బదులు నన్నే తీసుకు పోబోయావా నాయనోయ్ ' ఏవేవో అంటోంది

ఆశ్చర్యపోయారు మేష్టారు

'ఏమ్మా సీతా బాబు కేమయింది?'

'బస్సు ఎక్కకముందే చచ్చిపోయాడు బాబు అక్కడే ఏడిస్తే బస్సు ఎక్కించుకోరని గుండెని రాయి చేసుకుని నేను చస్తుంటే ఆ ఎదవ ' చెప్పలేక వెక్కి వెక్కి ఏడుస్తోంది

సీత దొంగ ఎత్తు వేస్తోందనుకుని చూడ్డానికి వచ్చాడు రాజారాం

ఆ అమ్మాయిని చాలా దారుణంగాఅంచనా వేశాననే పశ్చాత్తాపంతో వున్న మేష్టారి చెయ్యి రాజారాం చెంపని చెళ్ళున పేల్చింది

మరో దెబ్బకి దొరక్కుండా తప్పించుకు పోయాడు

పసివాడి శవాన్ని మేష్టారు బుజాని కెత్తుకున్నారు సీత చెయ్యి పట్టుకొని ఎవరో నడిపిస్తున్నారు విధి లీలకి విస్తుబోతున్న మేష్టారు స్మశాన వైరాగ్యాన్ని బోధిస్తున్నారు

'మేష్టారూ బాబుని మట్టిలో కలిపెయ్యక ముందే మనసారా హత్తుకోనివ్వండి' ఆర్తితో అందుకొంది బిడ్డని.

సీత దుఃఖానికి సాక్షులయిన బాటసారుల కళ్ళు చెమ్మగిల్లాయి

నల్లమబ్బు నెలవంకని మింగేసింది □